# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 188
పేజీలు : 08 | వెల: రూ.5/-

గురువారం
ఏప్రిల్ 24, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




6,7లో..

## అలుపెరగని బాటసారి...
## రాచకొండ అశోక్ చారి

- విద్యాభివృద్ధిలో కీలక పాత్ర
- విద్యార్థుల జీవితాల్లో చెరగని ముద్ర
- ఉత్తమ ఉపాధ్యాయుడిగా గుర్తింపు
- పుట్టిన ఊరికి సేవ చేయాలనే సంకల్పం

**మేచరాజుపల్లి అభివృద్ధి @ "మనం ఆర్గనైజేషన్"**




వివరాలు2లో..

# అందరి చూపు.. రజతోత్సవం వైపు

- 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు
- గులాబీ పండుగకు సిద్ధమవుతున్న పార్టీ శ్రేణులు
- ఊరూ, వాడా కదిలేలా ప్లాన్
- ముఖ్య భూమిక పోషిస్తున్న పొచంపల్లి, దాస్యం, పెద్ది







భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భవించి 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న భారీ ఎత్తున బహిరంగ సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. దేశ చరిత్రలో నిలిచిపోయేలా నిర్వహిస్తున్న ఈ రజతోత్సవ వేడుకలను తిలకించేందుకు యావత్ దేశం, కోట్లాదిమంది ప్రజలు ఎదురుచూస్తున్నారు. గులాబీ పండుగను విజయవంతం చేసేందుకు ఊరూ, వాడ ఒక్కటవుతోంది. ఇప్పటికే గ్రామాలు, మండలాల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించిన పార్టీ నేతలంతా బహిరంగ సభపై తమ ఫోకస్ పెట్టారు. అయితే పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సభను ఉద్దేశించి ఏం మాట్లాడుతారనే ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. అలవికాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నేతల దుర్మార్గాలను సభ సాక్షిగా ఎండగట్టేందుకు సిద్ధపడుతున్నారు. 420 హామీల అమలు కోసం చేపట్టనున్న పోరుబాటకు ఈ సభ నాంది పలకనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన రేవంత్ రెడ్డి సర్కారుకు ఈ సభ చెంపపెట్టులా మారనుంది. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రధాన వేదిక అవుతుందన్న అభిప్రాయం ప్రజల్లో వ్యక్తం అవుతోంది. అయితే సభ సక్సెస్ చేసేందుకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి తమదైన పాత్ర పోషిస్తున్నారు.

-వరంగల్ వాయిస్, హనుమకొండ



2లో..

## నగరానికి విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత

- భద్రకాళిలో ప్రత్యేక పూజలు



2లో..

## ఎన్నికలకు సిద్ధం కావాలి

- గ్రామాల్లో పార్టీని బలోపేతం చేయాలి
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవి



2లో..

## సన్న బియ్యం పంపిణీ విప్లవాత్మకం

- భూ భారతిపై రైతులు అవగాహన కలిగి ఉండాలి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



## సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన

రూ. 5 కోట్లతో కాజీపేట చౌరస్తా నుంచి సోమిడి రోడ్ వరకు చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్ పనులకు పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలితో కలిసి కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. – వరంగల్ వాయిస్, కాజీపేట